**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ**
**తేదీ : 29 జూన్, 2017**

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
అమరావతి.

**ప్రచురణార్థం:** ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాను. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

ఆర్యా!

**విషయం: విషజ్వరాలకు గురై మరణిస్తున్న ఏజెన్సీ ప్రజలకు సరైన వైద్య సౌకర్యాలు కల్పించాలని కోరుతూ...**

గత కొన్ని రోజులుగా ఏజెన్సీ ప్రాంతంలో విష జ్వరాలు ప్రబలి ఇప్పటి వరకు 16 మంది గిరిజనులు మరణించారు. ప్రతి ఏటా ఈ సీజన్‌లో గిరిజనులు విష జ్వరాలబారీన పడుతున్నారు. అయినప్పటికీ ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం లేదు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఏరియా ఆసుపత్రుల్లో సౌకర్యాలు, డాక్టర్లు, ఇతర సిబ్బంది, మందులు కొరతగా వున్నాయి. ప్రభుత్వం 100 పడకల ఆసుపత్రుల్లో సిటి, ఎమ్మారై స్కాన్‌లు ఏర్పాటు చేస్తామని చెప్పినప్పటికీ అవి ఏర్పాటు చేయలేదు. సాంక్షన్ అయిన పోస్టుల్లో అత్యధిక పోస్టులు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేశారు. ఉదాహరణకి పాడేరు ఏరియా ఆసుపత్రిలో స్టాఫ్ నర్సులు 13 పోస్టులు సాంక్షన్ కాగా నలుగుర్ని మాత్రమే రెగ్యులర్ సిబ్బంధిగా నియమించి మిగతా తొమ్మిది పోస్టులను ఔట్‌సోర్సింగ్ ద్వారా నియమించారు. ఫార్మాసిస్ట్, ఎక్స్-రే టెక్నీషియన్, ల్యాబ్ టెక్నీషియన్, ఏఎన్ఎం తదితర పోస్టులన్నీ ఔట్‌సోర్సింగ్‌లోనే భర్తీ చేశారు. జనరల్ ఫిజీషియన్, సర్జన్, గైనకాలజీ, పిల్లల వైద్యులు, మత్తు వైద్యులు తదితర పోస్టులన్నీ ఖాళీగానే వున్నాయి. అదే విధంగా అరకు వాలి ఏరియా ఆసుపత్రిలో 11 స్పెషలిస్ట్ వైద్యుల పోస్టులు సాంక్షన్ కాగా రెండు పోస్టులు రెగ్యులర్ డాక్టరలతో భర్తీ చేయగా మిగతా 9 ఖాళీగా వున్నాయి. స్టాఫ్ నర్స్ 25 పోస్టులకు గానూ 12 పోస్టులు ఖాళీగా వున్నాయి. ఫార్మసిస్ట్ 3 పోస్టులకు గానూ 2 ఖాళీగా వున్నాయి. ఏఎన్ఎం 6 పోస్టులకు గానూ 5 ఖాళీగా వున్నాయి. ఈ విధంగా ఏజెన్సీ ప్రాంత ఆసుపత్రులు అర కొర సదుపాయాలతో ఉండడమే రోగాలకు గురైన గిరిజనులకు సరైన వైద్యం అందకపోవడానికి కారణం.

కనుక ఏజెన్సీ ప్రాంతంలో పూర్తిస్థాయిలో వైద్యులను, సిబ్బంధిని నియమించాలి. ఇతర వైద్యసదుపాయాలు అందుబాటులో ఉంచడానికి ప్రత్యేక ఏర్పాటు చేయాలని కోరుతున్నాం. ముందస్తు చర్యల్లో ఉన్న లోపాల్ని ఇప్పుడైనా సరిదిద్దాలని కోరుతున్నాం.

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి